క్లుప్తంగా

అవయవదానంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: మరణానంతరం మానవ శరీరం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అన్నారు. ఆర్జీ–2 డివిజన్‌లోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శనివారం నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. ఓవర్‌మెన్‌లు మహేశ్, సతీశ్, సదాశయ ఫౌండేషన్ 8వ కాలనీ పట్టణ అధ్యక్షుడు అనంత రాములు, మోగా టీచర్ బాలన్న పాల్గొన్నారు. అవయవ దానానికి ముందుకు వచ్చిన యువకులను వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి వాసు, నరహరి అభినందించారు.

ఫ్రెషర్స్ డే హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

గోదావరిఖనిటౌన్: స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఫర్ ఎగ్జామినేషన్ డాక్టర్ సురేశ్, అధ్యాపకులు రవి, ప్రసాద్, సావిత్రి, శ్యామ్‌కుమార్, రమేశ్‌రెడ్డి, అజయ్‌కుమార్, యాదయ్య పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఓదెల: మండలంలోని కొలనూర్ హైస్కూల్లో పదో తరగతి చదివిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని కొల్లూరి నందినికి 'మన ఊరు మన బడి' పూర్వ విద్యార్థుల వేదిక శనివారం రూ.20వేలు అందించింది. నందిని తండ్రి కేన్సర్‌తో చనిపోగా తల్లి కూలి పనులు చేస్తోంది. నందిని ప్రస్తుతం సిరిసిల్లలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె విద్యాభ్యాసానికి పూర్వ విద్యార్థుల వేదిక ఆర్థికసాయం అందించి ఔదార్యం చాటుకున్నారు.

విద్యార్థులకు ధ్యానంపై శిక్షణ



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

రామగుండం: ఏకాగ్రతతోనే చదువుపై విద్యార్థులు దృష్టి సాధించగలుగుతారని శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ నిర్వాహకులు అహ్మద్ పాషా, ప్రేమ్‌కుమార్, సుగుణ, సరోజ అన్నారు. రామగుండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రెండు రోజుల శిక్షణలో భాగంగా శనివారం ధ్యానంపై అవగాహన కల్పించారు. ధ్యానం ప్రతీ ఒక్కరిలో ఏకాగ్రతను పెంచుతుందన్నారు. ప్రతీరోజు ధ్యాన సాధన చేస్తే మానసిక ఒత్తిడి నుంచి ఉపశమన పొందవచ్చని వివరించారు. వీటితో పాటు శారీరక, మానసిక రుగ్మతలు అధిగమించవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.మోహన్, అధ్యాపక బృందం ఉన్నారు.

లక్షడప్పులు కార్యక్రమం విజయవంతం చేయండి

గోదావరిఖనిటౌన్: జనవరి 7 నుంచి ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య పిలుపునిచ్చారు. ఇన్ని రోజులు మంచి, చెడులకు డప్పు కొట్టామని, ఇప్పుడు తమ హక్కుల కోసం డప్పు కొట్టాలని పిలుపునిచ్చారు.

ఎలిగేడులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి

- గ్రామాల వారీగా సూపర్ చెక్ ప్రారంభించిన ఎంపీడీవో



నారాయణపల్లిలో సూపర్ చెక్ చేస్తున్న ఎంపీడీవో భాస్కర్‌రావు

ఎలిగేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వే ఎలిగేడు మండలంలో పూర్తయినట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్న సమయంలో ఎదురైన సాంకేతిక సమస్యలు అధిగమించి, సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.

12 గ్రామాల్లో 5,499 దరఖాస్తుల పరిశీలన

మండలంలోని 12గ్రామాల్లో ఇళ్ల కోసం 5,499 దరఖాస్తులు వచ్చాయి. అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు 2024 డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రారంభమైన సర్వే త్వరితగతిన చేయాలని జిల్లా అధికార యంత్రాంగం అధికారులను ఆదేశించింది. ఆయా గ్రామాల్లో కార్యదర్శులతోపాటు ఈజీఎస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆర్జీదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. దరఖాస్తుదారు వివరాలు సేకరించడంతోపాటు ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ఫొటో తీసి, ఇందిరమ్మ యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు కార్యదర్శులకు సుమారు 20 నుంచి 30 నిమిషాలు పట్టింది. సర్వే చేస్తున్న సమయంలో యాప్‌లో నెలకొన్న సర్వర్ సమస్యతో నెమ్మదిగా సాగింది. 5,499 దరఖాస్తులకు గాను 5,144 దరఖాస్తుదారుల వివరాలు (93.54శాతం) సేకరించారు. మిగిలిన దరఖాస్తుదారులు ఆయా గ్రామాల్లో కార్యదర్శులు సర్వే చేస్తున్న సమయంలో అందుబాటులో లేకపోవడం ప్రధాన కారణం. మొత్తానికి సమస్యలు అధిగమిచి సర్వే విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

గ్రామాల వారీగా సూపర్‌చెక్..

ఇందిరమ్మ యాప్‌లో నమోదైన వివరాలను శుక్రవారం నుంచి సూపర్‌చెక్‌ను ఎంపీడీవో ప్రారంభించారు. సుల్తాన్‌పూర్, బుర్హాన్‌మియాపేట, ర్యాకల్‌దేవుపల్లి, నారాయణపల్లిలో సూపర్ చెక్ పూర్తి చేశారు. మిగతా గ్రామాల్లో సూపర్‌చెక్ పూర్తిచేయనున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు పేర్కొన్నారు.



సుల్తానాబాద్: పట్టణంలోని శాస్త్రినగర్ నుంచి నీరుకుల్ల రహదారిపై కేజీవీల్ ట్రాక్టర్లు యథేచ్ఛగా వెళ్తున్నాయి. దీంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. రూ.లక్షలు వెచ్చించి ఇటీవలే రోడ్డు వేశారు. రోడ్లపై కేజీవీల్‌తో వెళ్తే జరిమానా విధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు జారీ చేశారు. అయినా స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని పేర్కొంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

ఎట్టకేలకు బాడీ ఫ్రీజర్లకు మరమ్మతు



మరమ్మతు చేస్తున్న టెక్నీషియన్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో ఉపయోగించకుండా మూలకు పడేసిన బాడీ ఫ్రీజర్లకు ఎట్టకేలకు శనివారం అధికారులు మరమ్మతు చేయించారు. గతంలో అనేకసార్లు 'సాక్షి' ఈ సమస్యను వెలుగులోకి తెచ్చింది. మృతదేహాలను భద్రపరిచే బాడీ ఫ్రీజర్లకు మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జె.అరుణశ్రీ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మూడు బాడీ ఫ్రీజర్లు ఉన్నాయి. అయినా కొంతకాలంగా పని చేయడం లేదు. అవసరమైన వారు ప్రయివేట్ వ్యక్తులను, సంస్థలను ఆశ్రయిస్తూ వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే మరమ్మతు చేయించి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. బాడీ ఫ్రీజర్లు కావాల్సిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, చిరునామా తదితర వివరాలు సమర్పించి ఉచితంగా తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ సేవలు పొందడానికి 9603 666 444, టోల్‌ఫ్రీ నెంబర్ 18004 257062ను సంప్రదించాలని కోరారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు



కలెక్టర్‌తో రమేశ్

పెద్దపల్లిరూరల్: జిల్లా రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెగడ రమేశ్ యాదవ్ శనివారం కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగ విరమణ సన్మానం



సన్మానిస్తున్న జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి

ధర్మారం: మండల విద్యాధికారిగా ఛాయాదేవి విద్యారంగంలో చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి వాలుక హన్మంతు అన్నారు. ధర్మారం మండల విద్యాధికారిగా పనిచేసిన ఛాయాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమం స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి అధికారి హన్మంతు, తహసీల్దార్ అరిఫొద్దిన్, డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్‌కుమార్ అతిథులుగా హాజరయ్యారు. కాగా పాఠశాల విద్యాకమిటీ చైర్‌పర్సన్ లహరి, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంఘం నాయకులు పాల్గొన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో విమానయానం చేసే అదృష్టాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కల్పించిన ఘనత ఛాయాదేవికే దక్కిందన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

హిందూవాహిని మండల కమిటీ ఏర్పాటు



అంతర్గాం మండల నూతన కమిటీ

రామగుండం: హిందూవాహిని అంతర్గాం మండల నూతన కమిటీని శనివారం ప్రకటించినట్లు ముఖ్య ప్రతినిధి పైతరి రాజు తెలిపారు. మండల అధ్యక్షుడు కందుల అరుణ్, ప్రధాన కార్యదర్శి కట్కూరి సిద్ధు, కార్యదర్శులు సామల అవినాశ్, మడ్డి ఆశిష్, మడ్డి యశ్వంత్, ఆదిమూలం అంజి, బోడకుంట రవి, కార్యవర్గ సభ్యులుగా ఉప్పులేటి ప్రియాంక్, కొండపాక శరత్, రంగ రాకేశ్, బరిగెల హేమంత్, జిల్లా సభ్యులు భూమేశ్, కట్కూరి భరత్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో బోనస్ లబ్ధిదారుల జాబితా ప్రదర్శన



లబ్ధిదారుల జాబితా ప్రదర్శన

రామగుండం: ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో సన్నరకం ధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అంతర్గాం మండల పరిధిలో గ్రామాల వారీగా పంచాయతీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారుల జాబితా ప్రదర్శించారు. సదరు రైతు పండించిన సన్నరకం ధాన్యం వివరాలు, రైతుకు వచ్చే బోనస్ తదితర వివరాలతో కూడిన జాబితాను అందుబాటులో ఉంచినట్లు అంతర్గాం మండల వ్యవసాయాధికారి సతీశ్ తెలిపారు. మండల పరిధిలోని 481 మంది రైతులకు సన్నాలకు బోనస్ డబ్బులు వారి ఖాతాల్లో జమ చేశారు. కాగా మరికొంతమంది రైతులకు చెందిన ఆర్థిక లావాదేవీలు చెల్లింపుల దశలో ఉన్నాయని ఏవో పేర్కొన్నారు. బోనస్ చెల్లింపులపై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరిపారు. కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, ఆకెనపల్లి మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం



సమావేశంలో చైర్‌పర్సన్ మమతారెడ్డి, మేనేజర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపాలిటీ సాధారణ సమావేశం శనివారం సాఫీగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన బట్టలు, టవల్, బ్లౌజులు, సబ్బులు, నూనె ఇతర సామగ్రి కొనుగోలు కోసం ప్రవేశపెట్టిన రూ.3.47లక్షల తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. వైస్‌చైర్మన్ నాజ్మిన్ సుల్తానా, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

టీజీవో జిల్లా అధ్యక్షుడిని కలిసిన టాస్క్‌ఫోర్స్ ఏసీపీ



రామగుండం: టీజీవో జిల్లా అధ్యక్షుడు, అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్‌పటేల్‌ను శనివారం రామగుండం టాస్క్‌ఫోర్స్ ఏసీపీ తీపిరెడ్డి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రెవెన్యూ అధికారులు టీజీవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అల్ఫోర్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



సుల్తానాబాద్: సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హైస్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పండుగలు, వాటి విశిష్టత వివరించాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

• ధూళికట్టలో డీఎల్‌పీవో సందర్శన

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో శుక్రవారం పెద్దపల్లి డీఎల్‌పీవో వేణుగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య, సిబ్బంది ఉన్నారు.

• రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

మంథని: హైదరాబాద్‌లో గత సంవత్సరం డిసెంబర్ 31 నుంచి ఈ నెల 1, 2, 3 తేదీల్లో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని జేకేఏ షోటోకాన్ కరాటే విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఇన్‌స్ట్రక్టర్ కోంర్ర నాగరాజు తెలిపారు. మంథని ప్రాంతానికి చెందిన పెడిపాటి బాబీ వర్మ సిల్వర్ మెడల్, దుల్ గచ్ దేవాన్ష్ బ్రాంజ్ మెడల్‌తో రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. విద్యార్థులను జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, ఇండియా కోచ్ కీర్తన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, కియో రాష్ట్ర ట్రెజరర్ మల్యాల రామస్వామి, పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

• బీజేపీ సీనియర్ నాయకుడికి నివాళి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు తీగుట్ల లింగయ్య మృతిచెందాడు. శనివారం లింగయ్య పార్థివ దేహానికి బీజేపీ సీనియర్ ప్రతినిధులు పార్టీ పతాకాన్ని కప్పి నివాళి అర్పించారు. మాజీ జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, బీజేపీ జిల్లా ఎన్నికల సహాయ ఇన్‌చార్జి క్యాతం వెంకటరమణ, గోగుల రవీందర్‌రెడ్డి, మామిడి రాజేశ్, మహావాది రామన్న, సిలివేరి అంజి, గోపగాని నవీన్‌గౌడ్ ఉన్నారు.

• టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు అందజేత

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ శాంతినగర్‌లోని గౌతమిరూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం టైలరింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకురాలు సోమారపు లావణ్య సర్టిఫికెట్లు అందించారు. ట్రస్ట్ ట్రైనీ శిరీష, శ్యామల పాల్గొన్నారు.

• శిఖం భూమిలో టేలాలు తొలగించాలి

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో నీలకంఠం చెరువు శిఖంలో అక్రమంగా వెలసిన టేలాలు తొలగించాలంటూ నిర్వాకులకు శనివారం గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. చెరువు శిఖంలో ఎలాంటి తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలు చేపట్టినా తొలగించడంతోపాటు చట్టపరమైన చర్యలు తప్పవని ఎంపీవో కిరణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

• ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

జూలపల్లి: రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మండలంలోని పెద్దాపూర్‌లో బీజేపీ నాయకులు, రైతులతో కలిసి ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు, పార్టీ నాయకుడు తీగెల అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు వద్ద క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సంకెన్ల నర్సయ్య, చిప్ప వెంకటేశం, కొక్కుల భద్రయ్య, సంపత్, నరేశ్, రాజు, సంపత్, సరేశ్ తదితరులు ఉన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న కార్మికులు

మంథని: మంథనిలోని సివిల్ గోదాం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ మాట్లాడారు. హమాలీ కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతి అంశంలో కూలి రేట్లు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒప్పందం కుదుర్చుకుందని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

ఎల్లవేళలా కార్మికులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న తుమ్మల రాజిరెడ్డి

రామగిరి: కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని, సీఐటీయూ ఎల్లప్పుడూ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి అన్నారు. ఏపీఏ గనిలో పిట్ సెక్రటరీ దేవర రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల హామీల్లో భాగంగా సొంతింటి పథకం, ఐటీ మినహాయింపు, మారుపేర్ల మార్పిడి, ప్రభుత్వం రూ.33వేల కోట్ల బకాయిలను మేనిఫెస్టోలో పెట్టి స్ట్రక్చర్ సమావేశాల్లో ప్రస్తావించకుండా కార్మికులను మోసం చేశారని విమర్శించారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పని సమయాల మార్పునకు సీఐటీయూ వ్యతిరేకమన్నారు. ఈ నెల 2న సింగరేణివ్యాప్తంగా వేలాదిమంది కార్మికుల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాలు సీఅండ్ఎండీ బలరాంనాయక్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అందించినట్లు తెలిపారు. బ్రాంచ్ సెక్రటరీ దొమ్మటి కొమురయ్య, నాయకులు పాషా, ప్రభాకర్, వేణుగోపాల్, సదానందం, రాజేశ్ పాల్గొన్నారు.

గ్రామ శివారులో డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించొద్దు



వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లి గ్రామ శివారులో చెత్త డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించొద్దని సింగరేణి సంస్థ జీఎం లలిత్‌కుమార్‌కు డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. జీఎం కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు గంగానగర్ రోడ్డులో చెత్త డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించొద్దని కోరారు. మేడిపల్లి, జంగాలపల్లె, మల్కాపూర్ గ్రామాల ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని, డంపింగ్ యార్డుకు మరోచోట స్థలం కేటాయించాలన్నారు. జీఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. గ్రామస్తులు చెప్యాల నర్సింగరావు, ఈదునూరి మల్లేశ్, పెగడపల్లి కిషోర్, రావికంటి అంజయ్య, గాండ్ల ధర్మపురి, పల్లికొండ నర్సింగ్ ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం గెజిటెడ్ హెచ్ఎం సదయ్య చేతుల మీదుగా పీఆర్‌టీయూ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మిట్టపల్లి యుగందర్, రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌రావు, జిల్లా కార్యదర్శి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీశైలం, శ్రీకాంత్‌బాబు, శ్రీనివాస్, సంపత్ రెడ్డి, సాధన, శ్రీదేవి, జ్యోతి పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు మిట్టపల్లి యుగందర్, సత్యనారాయణ, రవీందర్‌రావు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి



సమావేశంలో గ్రామస్థాయి అధికారులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో ఎంఏ.అలీం ఆదేశించారు. అంతర్గాం మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. గ్రామాల్లో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కుమార్, ఎంపీవో వేణుమాధవ్, ఈజీఎస్ ఏపీవో రమేశ్, ఐకేపీ ఏపీఎం నర్సమ్మ, సీడీపీవో అలేఖ్య పటేల్, డిప్యూటీ ఈఈ పీఆర్ అప్పాలరాజు, డిప్యూటీ ఈఈ గ్రిడ్ సునీల్, ఏఈ పీఆర్ రాజ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ మురళి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్స్, కార్యదర్శులు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ అందజేత

రామగుండం: అబాది రామగుండం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు నల్ల యశోద శనివారం విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. చిన్నారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంచిగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. పాఠశాల హెచ్ఎం రాంపెల్లి శ్రీనివాస్‌శర్మ, కట్ట కవిత ఉన్నారు.